కథానిక

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 1997 దీపావళి ప్రత్యేక సంచిక

# నూకలు

కాయితి అప్పారావు



దేవుడమ్మా! దేవుడి పేరు పెట్టుకున్నావు...నువ్వు దేవుడ్ని ఎప్పుడైనా చూశావుటె? పడమటయ్య భార్య పద్మ వ్యంగ్యంగా అడిగిన ప్రశ్న.

"రోజూ మడని తడని నిష్టతో దేవుడ్ని పూజిస్తుంటారు. మంత్రాలు అందరూ వినేటట్టు గట్టిగా చదువుతుంటారు. పూజ చేస్తున్నట్టు అందరికీ తెలియాలని చిరుగంటలు చప్పుడు చేస్తుంటావు. మీరు చూస్తున్న ఆ దేవుడ్ని నేనెప్పుడూ చూడలేదు. నేను చూస్తున్న దేవుడు వేరు. చెప్పినా అర్థం కాదు. అనగానే పద్మ ఉగ్రరూపం దాల్చింది.

"ఏదో సరదా గడిగితే సాగదీసి మరీ చెంపమీద కొట్టినట్టు చెప్పావు. రేపటి నుంచే నూకలడగడానికి రావద్దు. ఆ ప్లాస్టిక్ డబ్బా అక్కడి నుంచి తీసిపారేయ్! లేదా విసిరి కొడతాను."

"తమవంటి కలిగిన వాళ్లను తినగా మిగిలింది కాక బియ్యంలో మిగిలిన నూకల్ని చీమలకు ఆహారంగా పెట్టాలని రోజూ అడుక్కుంటున్నానమ్మా! నా మీద కోపం ఆ చీమల మీద చూపించకండి. అలిగి వెళ్ళానో ఆ పాపం మీకు చుట్టుకుంటుంది. పడమటయ్యబాబు వచ్చే వేళయింది. ఆ బాబు ముఖంలో కోపముండదు. సరదాగా మాట్లాడతారు. ధర్మ ప్రభువులు. వచ్చే వరకు ఇక్కడే వుంటాను."

"అంటే నీ ఉద్దేశం అయ్యగారు ధర్మ ప్రభువులు. ధర్మదాతాను. నేను గయ్యాళిని.' అదేగా నీ మాటల చలాకీతనం! ఆయనెలాగిస్తారో...నీవా నూకల్ని ఎలా తీసుకు వెళ్ళేదీ చూస్తాను" అంటూ ముక్కాలి పీట మీద కూర్చుని ఫలహారం చేస్తూ మధ్య మధ్య దేవుడమ్మ వైపు వెటకారవు చూపు.

"తినేటప్పుడు సంతోషంగా తినాలమ్మా! తోటి జీవరాశుల్ని తలంచుకుంటూ తినాలమ్మా! తినేటప్పుడు శబ్దం రాకూడదమ్మా! నాకన్నీ తెలుసును. బ్రతికి చెడిందానిని. తల మీది గొడుగు పోయింది. జీవితమంతా ఒంటరి బ్రతుకు–తుచ్ఛ వాంఛల జోలికి మనసును ఏనాడూ పోనివ్వలేదు.

"అదిగో బాబుగారొస్తున్నారు. నూకలు నీవడిగిచూడు" అంటుండగా పడమటయ్య గుమ్మంలో అడుగు పెట్టాడు. వినయంగా లేచి నిల్చుంది దేవుడమ్మ.

"చూడమ్మా! భర్త రాగానే భార్య నిల్చోవాలి. చూసీ చూడనట్టే తింటున్నారు" అన్న దేవుడమ్మ మాటలకు పడమటయ్య నవ్వాపుకోలేకపోయాడు.

"నీతి వాక్యాలు చాలించు. ఎవరి దన్ను చూసుకునే ఇలా మాట్లాడుతున్నావు" అన్న పద్మ మాటలను పడమటయ్య సహించలేకపోయాడు.

"దేవుడమ్మ అన్న మాటల్లో ఎంతో అర్థముంది పద్మా! తెలిసిన వారిండ్లలో నూకలు తవుడు పోగుచేసి చెట్ల దగ్గర పుట్ల దగ్గరున్న చీమలకు ఆహారంగా జల్లు తుంటుంది. అవి తింటుంటే దేవుడమ్మ పొందే ఆనందం ఎంతనుకున్నావు! కొండంత– వాళ్ళ తాతల తండ్రుల నాటి ఆచారమట! దేవుడమ్మ అన్న, రామదాసు మరణించాడు. ఆయనున్నన్నాళ్ళు ఈ ధర్మ మార్గాన్నే ఆచరించాడు. దేవుడమ్మను దానికి వారసురాలిగా చేసి పరలోకం చేరుకున్నాడు."

భర్త మాటలకు వెటకారంగా ఊ కొడుతోంది పద్మ.

"దేవుడమ్మ తాతలు తండ్రులు, రామదాసు విషయం ఇప్పటికీ అంతా చెప్పకుంటారు. పెంచిన ఆవులు చూలుతో వుంటే వాటికి పాయసం అరిసలు చేసి పెట్టేవారట! కడువుతోవున్న కన్నకూతురికి మనమెలా సూడిదలిచ్చి కోర్కెల్ని తీరుస్తుంటామో ఆవుల విషయంలో అలా చేసేవారట."

ఉడుక్కుంటున్న పద్మ బుగ్గపై చిటికె వేసి, వద్దంటున్నా ప్లాస్టిక్ డబ్బాలో నూకల్ని, కొద్దిపాటి తవుడు పోశాడు పడమటయ్య.

"ముందుకు సాగిపో దేవుడమ్మా! నువ్వు నమ్మిన ధర్మాన్ని ఆచరించు–ఎద్దుకేం తెలుస్తుందిలే అటుకుల రుచి అన్నారు పెద్దలు" మిగిలిన ఇళ్ళలో నూకలు పోగుచేయడానికి ముందుకు నడిచింది దేవుడమ్మ.

నేనంటే నేను అంటూ ముందుకు వచ్చారు శ్వేత వినోద్‌లు.

"బడి సెలవులు కదు బాబూ! అందుకే ఇంటి దగ్గరున్నారు. ఈ సంచిలో ఇద్దరూ చెరి సగం వేయండి" అంటుండగా ఇంటి ఇల్లాలు ఇడ్లీ పొట్ల మిచ్చింది.

"తిను మామ్మా!"

"ఇప్పడే తినను బాబూ! రెండు మూడు చోట్ల చీమలకు నూకలు వేసి అవి తిన్న తర్వాతనే ఇడ్లీలు తింటాను. నాయుడుబాబుగారిచ్చిన అట్లు కూడ వున్నాయి. అంతా అయాక యీ సీసాలోని మంచినీళ్ళు కడువునిండా తాగుతాను. మిగిలిన చోట్ల కూడ నూకల్ని చల్లి ఇంటికి తిరుగు ప్రయాణం...ఈ గన్నేరు పువ్వులు పూజకు తీసి కొండమ్మా!" అని గుమ్మంలో వున్న పీట మీద పెట్టి మరో ఇంటికి పోయింది దేవుడమ్మ.

"రా దేవుడమ్మా రా! ఏదీ సంచి పట్టు–నూకలిస్తాను" అంటూ కొండమ్మ సంచిలో నూకలు పోసింది.

"నీకెందుకు శ్రమని చాలా పువ్వులు కోసి వుంచాను. నా ఇంట పూసిన పువ్వులు పదిమంది పూజకు పనికిరావాలి. ఇదే మా అమ్మ నేర్పి నన్నిక్కడికి సంసారానికి పంపింది. అయ్యగారూ నా బాటలోనే నడుస్తుంటారు. ఏమైనా పెడతాను. తిని పోదువుగాని."

"లలితమ్మగారు ఇడ్లీలు నాయుడుబాబుగారు అట్లు ఇచ్చారు. ముందు చీమలకు నూకలు తర్వాత నా నాస్తా! మంచి నీళ్ళు. ఈ కాళ్ళూ చేతులూ ఆడినన్నాళ్ళు మీలాంటి తల్లులు ధర్మం చేసినన్నాళ్ళు ఇదేనా త్రోవ" అంటూ కొంత దూరం. పోయి రోడ్డు దాటబోయి ఆగిపోయింది. అక్కడ లెక్కలేనన్ని కాకులు. గగ్గోలు పెడుతున్నాయి. ఎగరలేక పోతున్న చిన్న కాకిపిల్ల రోడ్డు పక్కగా పడిపోయింది. దాని నెవ్వరైనా తాకి అపకారం తలపెడతారేమో అని కాకులన్నీ సంఘీభావంతో ఇటు నటు ఎగురుతూ కాకిపిల్ల పక్కనుంచి పోతున్న వారిని గోళ్ళతో రక్కుతున్నాయి. దానిని చూసిన దేవుడమ్మ గన్నేరు పువ్వులు తెంపడానికని వెంట తెచ్చుకున్న పొడుగుపాటి కర్రతో కాకిపిల్లపై కంకర రాళ్ళు విసురుతున్న తుంటరి మూకను తరిమి కొట్టింది. పొడవడానికి ప్రయత్నిస్తున్న

'ఆ తుపాకులకు
భయపడే
వాళ్ళు వెనక్కి
ఎందుకు వెళ్ళారు.

కాకుల బారి నుంచి చేతి సంచి తలకు అడ్డు పెట్టుకుంటూ కాకిపిల్లను చాక చక్యంగా ఇంటి పైభాగంపై పెట్ట గలిగింది కర్ర సహాయంతో దేవుడమ్మ. అంతటితో కాకుల గోల ఆగిపోయింది. తనను పిచ్చిదానిలా చూస్తున్న కుర్రాళ్లను దగ్గరకు పిలిచింది దేవుడమ్మ.

"ఎగరలేకపోతున్న కాకిపిల్లను కంకర రాళ్లతో న్లటూ కొడతారు! చిన్నప్పటి నుంచీ మీ తలిదండ్రులు మిమ్మల్ని ఎంత ముద్దుగా పెంచకపోతే ఇంత వారయ్యారా! జాగ్రత్తగా చదువుకోండి. తిని పందెం పోతుల్లా తయారవడం కాదు. మిమ్మల్నెవ్వరైనా ఇలా కొడితే మీ తలిదండ్రులూ కోపంగా వస్తారు కర్రలు పట్టుకుని. ఫిర్యాదు చేస్తే పోలీసులూ వస్తారు. దిక్కులేని పక్షుల్ని కొడుతుంటే ఎవరూ అటకాయించరు. కలుగ జేసుకోరు. నాలాంటి దానిని తప్ప. మళ్లీ కాకులు రెచ్చిపోగలవు. నువ్వు పడమటయ్యగారి అబ్బాయివి కదూ! కొండమ్మ ఇచ్చిన ఈ గన్నేరు పువ్వులు మీ అమ్మగారికివ్వరా పూజకని" అంటూ పుట్టలున్న చోటికి నడిచింది. తనను చూసి రోజూ అరిచే పిచ్చుకలుకాని వాటి గోడు పట్టించుకోని దేవుడమ్మ కెందుకో వాటికి కూడ నూకలు చల్లాలనిపించింది. దగ్గరుంటే బెదిరి తినవని అక్కడక్కడ జల్లితే కనుపించవని నాలుగైదు చోట్ల పిడికిలితో ప్రోగులుగా వేసింది. కాని గ్రామం విడిచి పొలాల్లో పడిన కోడి పుంజులు పెట్టలు ఆ నూకల్ని తింటూ పిచ్చుకలను దరిదాపులకు చేరనివ్వలేదు.

"బలవంతుల దౌర్జన్యం–బలహీనులు బలవంతుల చేతిలో నలిగిపోవలసిందే! లేదా బలికావలసిందే! ఎవరికి ప్రాప్తో! చీమలు పెట్టిన పుట్టలు పాముల కిరవైనయట్లు... ఈనాటి నా దానం ఇలానే వుంది."

"దేవుడమ్మా!" అన్న పిలుపుకు ఆగింది.

దేవుడమ్మా! దగ్గర్లోనే అక్కడక్కడ గొడవలని మిలిటరీ వోళ్ళు గుడారాలేసుకుని దిగినారే! అప్పుడప్పుడు ఆడగుంటలు ఒంటరిగా కనుపిస్తే ఎత్తుకుపోయి చెరిచేస్తన్నారని వదంతులున్నాయే! నూకల పని ఇక్కడితో సరిపెట్టు. ఇంటికి తిరిగిపో అన్నాడు పశువుల కాపరి.

దేవుడమ్మ నవ్వాపుకోలేక పోయింది.

"నే కట్టుకున్న చీరను ఒంటి మురికిని చచ్చిన దాన్లా ఎముకల గూడు ఎవడ్రా ముట్టుకుంటాడు నన్ను. రోజూ చేసే నూకల దానం పూర్తిచేసి మరీ ఇంటికి పోతాను" అంటూ దేవుడమ్మ మిగిలిన పుట్టల వైపు నడుస్తోంది.

ఇంతలో ఎవరో అమ్మాయి ఏం జరిగిందో ఏమో తూరీగలా వెంటే లోపలి నుంచి భయంకరంగా అరుస్తూ దేవుడమ్మ ముందు నుంచే పారిపోతూ "పేడకనొచ్చినాను. కామంతో కళ్ళు మూసుకుపోయిన నా కొడుకులు పట్టుకోబోతే తప్పించుకొని పారిపోతున్నాను. మనూరి మనుషుల్ని పోగుచేసి తీసుకొస్తాను" అంటూ పరుగెత్తింది.

"తుపాకి చేతనున్నవాడు ఏం చేసినా అడిగే ధైర్యం ఎవడికుంది అనుకుంటూ దేవుడమ్మ గుడారాల ముందు నుంచి పోతోంది. ఆకలి తీర్చుకోడానికి వాళ్ళకు ఎవరో ఒకరు కావాలి. దేవుడమ్మ బలి పశువుగా ఆ ముష్కరుల చేతిలో

## నూకలకు, ఢిల్లీ పీఠానికి ఏమిటి సంబంధం?

విలవిల్లాడిపోయింది. లోన అన్నీ కోల్పోయిన దేవుడమ్మ నీరసంగా పైకి వచ్చి దగ్గరలోనే వున్న పుట్టమీద నూకల్ని జార్చి స్పృహ కోల్పోయింది. ఆ పుట్టమీదే పడిన దేవుడమ్మ ఎముకల గూడును పుట్ట చీమలు కొరుక్కు తింటున్నాయి.

వచ్చిన గ్రామస్థులు మిలిటరీ వాళ్ళకు భయపడుతూ నెమ్మదిగా దేవుడమ్మ పడివున్న పుట్టను చేరుకున్నారు. ముఖంపై నీళ్ళు చిలకరించి లేపబోయారు.

"నా నూకలు చెల్లిపోయాయిరా బాబూ! నాలో వాళ్ళకు తమ తల్లీ అక్కలూ చెల్లెళ్ళూ కనుపించలేదనుకుంటాను. అందుకేరా ఈ ఘాతుకం. నాలాంటి దిక్కుమాలింది ఏమైపోతే వాళ్ళకేం! ఎవరు పట్టించుకుంటారు! ఢిల్లీ పీఠం చల్లంగుంటే అంతే చాలు బాబూ!" అంటూ తుది శ్వాస విడిచింది దేవుడమ్మ.

దేవుడమ్మ శవాన్ని మాత్రం చీమలు కొరుకుతూనే వున్నాయి.

ఎక్కు పెట్టిన తుపాకులకు భయపడి గ్రామస్థులు మౌనంగా వెనుతిరిగారు.



## 'పిచ్చుక కథ' అజ్ఞేయ్ కవిత:

ఎగిరిపోయింది పిచ్చుక
చలించి, మళ్లీ
నిశ్చలంగా
నిలిచింది ఆకు

(నా అనువాదం)

విఖ్యాత హిందీకవి అజ్ఞేయ (1911–87)ఈ కవితను 1951లో రశారు. అయితే అప్పుడు కవిత పూర్తికానట్టుగానే భావించారు. 1957లో ఆయన జపాన్ వెళ్లారు. అక్కడ జెన్‌సాధన, జెన్ కోఆన్(కోఆన్:ప్రహేళిక)మొదలైన వాటి గురించి తెలుసుకున్నారు. భారతదేశానికి తిరిగి వచ్చాక జపానీయ హైకూలను హిందీలోకి అనువదించారు. అప్పట్లోనే ఒకరోజు హఠాత్తుగా ఆయనకు తాను అసంపూర్ణం అనుకుంటున్న కవిత సంపూర్ణమే అన్న స్ఫురణ కలిగింది. ఇంక దానికి ఏమి జోడించినా అనవసర వ్యాఖ్యానమే అవుతుందనీ, కవిత పాడవుతుందనీ ఆయన నిశ్చయానికి వచ్చారు.

స్వరూపం దృష్ట్యా కాదు కానీ, స్వభావం దృష్ట్యా అచ్చమైన 'హైకూ'అని చెప్పదగిన కవిత ఇది.

–గాలి నాసరరెడ్డి